ఆంధ్రప్రభ గ్రేటర్ సమాచారం

అరుదైన పదవీ విరమణ

- వాటర్‌బోర్డు ఎం.ఏ అబ్దుల్ ఖాదర్- పీ అండ్ ఏ సీజీఎం

ప్రభ న్యూస్, హైదరాబాద్ : వాటర్‌బోర్డులో ఇటీవలజరిగిన అనేక మంది ఉద్యోగుల పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఒక అరుదైన ఘటన చోటు చేసుకుందని పీ అండ్ ఏ సీజీఎం ఎం.ఎ అబ్దుల్ ఖాదర్ ప్రభన్యూస్‌తో బుధవారం చెప్పారు. బోర్డులో 34 సంవత్సరాలు పాటు సేవలందించి, సీనియర్ గ్రేడ్ అసిస్టెంట్‌గా గజ్వేల్లి ఆంజనేయులు ఇటీవల పదవీ విరమణ చేశారు. అయితే ఆంజనేయులు పదవీ విరమణను పురస్కరించుకుని, అతని తల్లిదండ్రులు గజ్వెల్లి నర్సయ్య, మణెమ్మలతో పాటు భార్య, కొడుకులతో పాటు మనువరాలు కూడా హారజరయ్యారు. ఇటీవల బోర్డు ఎంతో మంది రిటైర్ అయ్యారు, అయితే ఒక ఉద్యోగి పదవీ విరమణకు అతని తల్లిదండ్రులను కూడా సత్కరించడం చాలా సంతోషంగా ఉందని ఖాదర్ చెప్పారు.

గజ్వెల్లి ఆంజనేయులును సన్మానిస్తున్న సీజీఎం.ఖాదర్

సన్మానానికి హాజరైన గజ్వెల్లి ఆంజనేయులు తల్లిదండ్రులు

పాపిరెడ్డినగర్‌లో యూజీడీ పనులు ప్రారంభం

పనులను పరిశీలిస్తున్న ఊట్ల చంద్రారెడ్డి తదితరులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 4 (ప్రభ న్యూస్) : కూకట్‌పల్లి డివిజన్ పార్టలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణల సహాయ సహకారాలతో పాపిరెడ్డినగర్ ప్రధాన రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లింక్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను పాపిరెడ్డినగర్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి దగ్గరుండి పరిశీలించి తగిన సూచనలు చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత్‌రెడ్డి, కోశాధికారి నర్సింలుముదిరాజ్, దశరథ్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, మురళి, పద్మ, కేశవులు, జీతేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలనర్సింహ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దత్తాత్రేయకు శుభాకాంక్షలు

దత్తాత్రేయకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీ.చరణ్‌సింగ్

అమీర్‌పేట్, సెప్టెంబర్ 4 (ప్రభ న్యూస్) : కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియామకం కావడంతో బీజేపీ గిరిజన మోర్చ నగర అధ్యక్షుడు పి.చరణ్‌సింగ్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దత్తాత్రేయను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ ఉన్నారు.

ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధానగర్ 3వ వీధిలో శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల నాథం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథుడికి టీఆర్ఎస్ ముఖ్య నాయకుడు జక్క వెంకట్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ బుల్లెట్ కిశోర్, హరినాథ్ రెడ్డి, సుదర్శన్, మహేశ్వర్‌రెడ్డి, రోహిత్ గౌడ్‌తో పాటు కాలనీవాసులు ఉన్నారు. - ప్రభ న్యూస్, మేడిపల్లి

టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిపెద్ది సుధీర్‌రెడ్డిని బుధవారం బోడుప్పల్‌కు చెందిన పంచ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పులకండ్ల జంగారెడ్డి, నాయకులు బొబ్బాల లక్ష్మారెడ్డి, నత్తి మైసయ్య, మైసగల్ల మల్లేష్, పొన్నం రవిగౌడ్, మిట్టపల్లి సురేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేష్, సతీష్, పంచ కాలనీల అధ్యక్షులు శత్రుజ్ఞ, నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

- ప్రభ న్యూస్, బోడుప్పల్

CUBEX TUBINGS LIMITED

Reg. Office: 1-7-27 to 34, SHYAM TOWERS, S.D.ROAD, SECUNDERABAD - 500 003. TELANGANA, INDIA

NOTICE

Notice is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 read with Companies (Management & Administrative) Rules 2014, that the Register of Members/Register of Beneficiaries and Share Transfer Books of the Company will remain closed from **Monday, 23rd September 2019 to Saturday, 28th September 2019** (both days inclusive) for the purpose of 40th Annual General Meeting of the members of the Company scheduled to be held on **Saturday, 28th September, 2019 at 10.30 A.M** at Hotel Raj Comfort Inn, Near Praradise, Opposite HDFC Bank, Secunderabad-500 003.

For CUBEX TUBINGS LIMITED
Sd/-
P.R. Bhandari, Managing Director

Place: Hyderabad
Date: 04-09-2019

DRS DILIP ROADLINES LIMITED
(Formerly known as DRS Dilip Roadlines Private Limited)
CIN: L60231TG2009PLC064326
Regd. Off: 306, Kabra Complex, 61, MG Road, Secunderabad-500 003
Phone: 040 27711504, 040 27711276
Email: info@drsindia.in, website:www.drsindia.in

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా కంపెనీ యొక్క 10వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) శుక్రవారం 27, సెప్టెంబర్ 2019న మ॥3.00గం.లకు 2వ అంతస్తు, కబ్రా కాంప్లెక్స్, 61, ఎంజి రోడ్, సికింద్రాబాద్- 500003 వద్ద జరగనున్నది. సదరు ఎజిఎం యొక్క నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు మొదలగునవి, 2018-19 ఆర్థిక సంవత్సరం కొరకు వార్షిక నివేదిక భాగంగా ఏర్పిడినది డిపాజిటరీలతో నమోదుకాబడిన వారి ఇ-మెయిల్ ఐడిలకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో మరియు వారి నమోదిత చిరునామాలకు ఇతర సభ్యులందరికీ భౌతిక రూపంలో కంపెనీ సభ్యులకు పంపబడినది. వార్షిక నివేదికల యొక్క పంపిణీ/ఇ-మెయిల్ ద్వారా పంపుట 3, సెప్టెంబరు 2019న పూర్తిచేయబడినది. పైన తెలిపిన డాక్యుమెంట్ల యొక్క ప్రతులు కార్యాలయ వేళలో కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద పరిశీలన కొరకు మరియు వెబ్‌సైట్‌లో అందుబాటులో గలవు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 27 సెప్టెంబరు, 2019న జరగనున్న ఎజిఎం ఉద్దేశించి సభ్యుల రిజిష్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం 21 సెప్టెంబర్, 2019 నుండి శుక్రవారం 27 సెప్టెంబర్, 2019 (రెండు రోజులతో సహా) మూసి ఉంచబడును.

సవరించిన విధంగా కంపెనీలు (యాజమాన్యం మరియు పరిపాలన) రూల్స్ 2014 యొక్క రూల్ 20తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 యొక్క నిబంధనలను అనుసరించి కంపెనీ జరగనున్న ఎజిఎం వద్ద నిర్వహించనున్న వ్యాపారాల అన్ని ఐటంలకు సంబంధించి తన సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయాన్ని అందజేస్తున్నది. ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ ద్వారా సదరు లావాదేవీలను సభ్యులు నిర్వహించవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించుటకు అధీకృత ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ వారిని కంపెనీ నియమించినది.

రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం మంగళవారం 24 సెప్టెంబర్, 2019న ఉ॥9.00గం.లకు ప్రారంభమగును మరియు గురువారం 26 సెప్టెంబర్, 2019న సా॥5.00 గం.లకు (రెండు రోజులతో సహా) ముగుస్తుంది మరియు ఆతరువాత అందుబాటులో ఉండదు. సదరు తేదీ మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు ఆ తర్వాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మాడ్యుల్ నిలిపివేయబడును. గడువు తేదీ అనగా 20 సెప్టెంబరు 2019 నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడనున్న లబ్ధిదారుల యజమానుల యొక్క రిజిష్టర్ మరియు సభ్యుల రిజిష్టర్‌లో నమోదుకాబడిన పేరుగల వ్యక్తి మాత్రమే ఈ కాలవ్యవధిలో ఎజిఎం వద్ద ఓటింగ్/ రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం వినియోగించుకొనుటకు హక్కు కలిగి ఉంటారు. సదరు కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో వారి వాటాకు దామాషా పద్ధతిలో సమావేశం వద్ద భౌతిక రూపంలో ఓటింగ్ కొరకు మరియు ఇ-ఓటింగ్ కొరకు సభ్యులు ఓటింగ్ హక్కులు వినియోగించుకోగలరు.

కంపెనీ యొక్క వాటాలు పొందిన ఏ వ్యక్తి అయిన మరియు నోటీసు పంపిన తర్వాత సభ్యులైన వారు మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలు పొందిన వారు కూడా ఎజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్/ ఓటింగ్ ద్వారా వారి ఓటును వినియోగించుకోగలరు.

తదుపరి రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్ వారితో ఇప్పటికే నమోదుకాబడిన వారు వారి ఓటు వేయుట కొరకు ప్రస్తుతం ఉన్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ ఉపయోగించుకోగలరు. మీ ఓటు హక్కు వినియోగించుకొనుటకు వీలుగా యూజర్ ఐడి /పాస్‌వర్డ్ పొందుటకు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీ వారిని మీరు సంప్రదించగలరు.

భౌతిక బ్యాలెట్ ద్వారా ఓటింగ్ యొక్క సదుపాయం ఎజిఎం వద్ద అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరైన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయనివారు సమావేశం వద్ద వారి హక్కును వినియోగించుకోగలరు. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా అతని ఓటును వినియోగించుకొన్న సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత కూడా ఎజిఎంలో పాల్గొనవచ్చును. అయితే సమావేశంలో ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఇ-ఓటింగ్‌తో పాటు వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసు, 2018-19 ఆర్థిక సంవత్సరం కొరకు వార్షిక నివేదికలో భాగంగా ఏర్పడినది, కంపెనీ వెబ్‌సైట్ www.drsindia.in మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ www.cdslindia.com వద్ద కూడా అందుబాటులో కలదు.

ఎలక్ట్రానిక్ విధానంలో ఇ-ఓటింగ్ కొరకు ప్రక్రియ మరియు విధానానికి సంబంధించి కంపెనీ యొక్క 10వ వార్షిక నివేదికలో కలిగిన ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు పరిశీలించగలరు.

ఏదేని సందేహం లేదా వివాదం కొరకు సభ్యులు టోల్ ఫ్రీ నెం. 18002005533 వద్ద సిడిఎస్ఎల్ వారిని సంప్రదించగలరు లేదా helpdesk.evoting@india.com వారికి ఇ-మెయిల్ చేయగలరు లేదా కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీ ఎస్ చిక్కబల్లాపూర్ రఘునందన్ వారిని సంప్రదించగలరు లేదా 040 27711504/040 27711276 వద్ద కాల్ చేయగలరు లేదా investors@drsindia.in వారికి ఇ-మెయిల్ చేయగలరు.

For DRS DILIP ROADLINES LIMITED
Sd/- Sugan Chand Sharma
Whole Time Director

Date: 04.09.2019
Place: Hyderabad

ఆంధ్రా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రెడ్‌హిల్స్ శాఖ
1/1990, 1వ అంతస్తు, ఎస్‌కెఎల్ఎస్ షాపింగ్ కాంప్లెక్స్, బైపాస్ రోడ్డు, జిఎన్‌టి రోడ్డు, రెడ్‌హిల్స్, చెన్నై -600052
ఫోన్ : 044-26418188

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (54/2002) యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

రుణగ్రహీత/గ్యారంటారు/తనఖాదారు : 1) మెస్సర్స్ కౌశిక్ ఖ్లా మెటల్ ఇండస్ట్రీస్ చిరునామా : ఎస్.నెం.472/1ఎ, ఉనమంచెరి, నల్లంబాకం గ్రామం, కోలపాక్కం, కాంచీపురం జిల్లా 2) శ్రీ ఎస్.శ్రీనివాస్‌రావు 3)శ్రీమతి ఎస్.దీపిక, 4. శ్రీ కె.ప్రదీప్‌కుమార్, 5. శ్రీ కె.నర్సింహారావు, నెం.లు 2,3,4,5 ల యొక్క నివాసం: 15/10, హైదర్‌గార్డెన్, 2వ వీధి ఎక్స్‌టెన్షన్, ఎస్‌బిఐ కాలనీ, జమాలియా పెరంబూర్ బరాక్స్, చెన్నై -600 012

అయ్యా
రుణగ్రహీతలుగా ఉన్న మీరందరూ సదరు లోన్ యొక్క బాకీ తిరిగి చెల్లించుట కొరకు మా రెడ్‌హిల్స్ శాఖ నుండి దిగువ రుణసౌకర్యములు పొందారు. ఫెసిలిటీ/లోన్ : టిఎల్ఎంఇఐ, లిమిట్స్ : రూ.1,95,00,000/-, కాలవ్యవధి : 2016-2019, చెల్లించవలసిన మొత్తం :రూ.1,62,37,446/- 01.08.2019 నాటికి
దిగువ వివరించిన ఆస్తుల యొక్క తనఖాపై :-
ఎ) టౌన్ ఎస్.నెం.242, బ్లాక్ నెం.32ఎ, ఇంటి నెం.32, ప్లాట్ నెం.సి-168, బాలసుబ్రమణ్యం సొలై, పెరియార్ నగర్, పెరవళ్ళూర్, చెన్నై-600082 వద్ద శ్రీ ఎస్.శ్రీనివాస్‌రావు & శ్రీమతి ఎస్.దీపకలకు చెందిన నివాస - భవనము మరియు భూమి సరిహద్దులు : తూర్పు : 40 అడుగుల వెడల్పు బాలసుబ్రమణ్యం సొలై పడమర : ప్లాట్ నెం.డి112 & డి 113 (టిఎస్ నెం.236 & 237) ఉత్తరం ప్లాట్ నెం.సి 167 (టిఎస్ నెం.241), దక్షిణం : ప్లాట్ నెం.సి.169 (టిఎస్ నెం.243)
బి) ఇంటి నెం.16-2-835/81-10బి, న్యూ సైదాబాద్ కాలనీ, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వద్ద శ్రీ కె.ప్రదీప్‌కుమార్ తండ్రి నర్సింహారావుకు చెందిన నివాస - భవనము మరియు భూమి సరిహద్దులు : తూర్పు : 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర : పొరుగువారి ఇంటి నెం.11/బి, ఉత్తరం : 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఇంటి నెం.18/బి.
మీరు వాయిదాలు, వడ్డీ / రెండింటిలో రుణ సౌకర్యం తిరిగి చెల్లించడంలో విఫలమైనందున మీ ఖాతా 30.07.2019న ఎన్‌పిఎగా వర్గీకరించబడినది మరియు మీరు ఉమ్మడిగా మరియు విడివిడిగా ఒప్పందం(ల) ప్రకారం తదుపరి వడ్డీతో 01.08.2019 నాటికి **రూ.1,62,37,446/- (ఒక కోటి అరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే)** మీరు చెల్లించవలసి ఉంది.
ఈ ప్రకటన **తేదీ నుండి 60 రోజులలోపు** వడ్డీతో కలిపి సదరు బకాయి మొత్తాన్ని చెల్లించవలసినదిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైన యెడల **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002** క్రింద ఏర్పాట్లకు అనుగుణంగా న్యాయస్థానం ప్రమేయం లేకుండా మొత్తం రాబట్టుటకు దిగువ తెలిపిన ఏదేని ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ చర్యలు బ్యాంకు తీసుకొనగలదు. అనగా.,
1. హామీగా ఉంచిన ఆస్తి పరిష్కారం కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా విక్రయించుట ద్వారా బదలాయించుటకు హక్కుతో సహా హామీగల ఆస్తులు స్వాధీనం చేసుకోబడును.
2. హామీ గల రుణదాత పరిష్కారం కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా విక్రయించుట ద్వారా బదలాయించుటకు హక్కుతో సహా హామీగల ఆస్తిలు నిర్వహణ చేపట్టబడును.
3. హామీ గల రుణదాతచే తీసుకోబడిన స్వాధీనం చేసుకోబడిన హామీ గల ఆస్తి నిర్వహించుటకు ఎవరైనా వ్యక్తిని (ఇకమీదట మేనేజర్‌గా వ్యవహరించబడును) నియమించబడును.
4. రుణగ్రహీత నుండి హామీ గల ఆస్తుల యొక్క ఏదేని స్వాధీనతకు ఎవరేని వ్యక్తి నుండి వ్రాతపూర్వకంగా ఈ ప్రకటన ద్వారా ఏదేని సమయమున అవసరమైన విధంగా మరియు రుణగ్రహీతకు బకాయి ఉన్న లేదా బకాయి పడనున్న ఏదేని మొత్తం ఎవరి నుండైనా హామీ గల రుణదాతకు చెల్లించవలసిన మొత్తమును తగినంత సొమ్మును బ్యాంకునకు చెల్లించవలెనని దయచేసి గమనించవలెను.
ఈ ప్రకటన స్వీకరించిన తరువాత ఈ ప్రకటనలో ఉదహరించిన హామీగా ఉంచిన ఆస్తులు బ్యాంకు వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా మీరు బదలాయించరాదు.
సదరు చర్యలు తీసుకొనుటలో సంభవించే చార్జీలు, వ్యయాలు అమ్మకం ద్వారా రాబట్టుకోబడును మరియు బ్యాంకునకు చెల్లించాల్సిన పూర్తి మొత్తం అమ్మకపు విధానాల ద్వారా సంతృప్తి చెందని యెడల మిగిలిన మొత్తం కొరకు అవసరమని భావిస్తే **SARFAESI ACT** 54 ఆఫ్ 2002లో ఏర్పాట్లకు అనుగుణంగా తగిన చట్టబద్ధ చర్య మీ పై తీసుకోబడును, దానికి సంబంధించి అన్ని వ్యయాలు మరియు తదుపరి పరిణామాలకు మీరందరూ ఉమ్మడిగా లేదా వేరు వేరుగా బాధ్యులగుదురని దయచేసి గమనించగలరు.
హామీ గల ఆస్తులు విడిపించు కొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి **SARFAESI ACT** యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది.
SARFAESI ACT యొక్క సెక్షన్ 13(8) యొక్క సవరించిన నిబంధనల ప్రకారం, ఇందుకు అనుగుణంగా హామీ గల ఆస్తి అమ్మకం కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు ఆహ్వానించుట లేదా బహిరంగ వేలం కొరకు అమ్మకం ప్రకటన ప్రచురించిన తరువాత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో బాకీలు చెల్లించుట ద్వారా హామీగల ఆస్తి విడిపించు కొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయం సమాప్తం అవుతుంది.
ఏదేని ఇతర చట్టం క్రింద బ్యాంకునకు లభించే హక్కులకు ఎటువంటి భంగంలేకుండా ఈ ప్రకటన జారీ చేయబడినది.

తేది: 01-08-2019 సం/- అధీకృత అధికారి, ఆంధ్రా బ్యాంక్.